ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి కరీంనగర్ జిల్లా
సోమవారం 22 జూన్ 2026 పేజీలు : 8

ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో
## భక్తుల కిటకిట



# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



### మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

కరీంనగర్, జూన్ 21: ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప కానుక ‘యోగ’ అని, నిత్యం యోగా సాధన చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని మాధవ సేవా సమితి అధ్యక్షులు దుర్శెట్టి నిరంజనాచారి, ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ అన్నారు.

7

## సూర్య దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ



జగిత్యాల, ఆర్ సి జూన్21 , (విజన్ ఆంధ్ర )
జగిత్యాల పట్టణములోని చింతకుంట చెరువు సమీపంలో శ్రీ సూర్య దనవతరి నగర్ లో కోలువై ఉన్న దనవతరి ఆలయంలో 2026జూన్ 21 ఆదివారం (భానువాసరే జ్యేష్ట మాసం శుక్ల పక్షం సప్తమిపర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం నిర్వహించారు.సూర్య భగవానుని విశిష్టతను ఆలయ అర్చకులు వివరిస్తూఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. .ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, కశాయం ఉచిత వితరణ చేసారు తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈ కార్యక్రమములోఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వద్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్,సహాయ కోశాధికారి గోపి,సహాయ కార్య దర్శి భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్,వేముల రాజేష్, యాంసాని శంకరయ్య,చెన్నూరి శ్రీధర్,ఎలిమేళ్ల సత్యనారాయణ, తాటిపల్లి ప్రవీన్ కుమార్, హరీష్,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.సప్తమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మృత నిర్గుండి

అవోపా ప్రతిభ పురస్కార్‌తో
## నాగచైతన్యకు ఘన సత్కారం





## పీరీల వద్ద ఘనంగా మొక్కులు

కమాన్ పూర్ జూన్ 21. (విజన్ ఆంధ్ర )
మొహరం పండుగ సందర్భంగా పీరీల వద్ద భారీ ఎత్తున మొక్కులు చెల్లించుకుంటున్నారు. మొహరం సందర్భంగా పీరీలను కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో మసీదులో కూర్చోబెట్టారు. రోజువారీగా ఆయా పీరీల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు ఊదు పొగ వేసి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. ఆయా గ్రామాల్లోని ముజావర్లు వద్ద భక్తులకు ఊది సమర్పించడం జరుగుతుంది. ఈ శనివారంతో పెద్ద తరగతి నిర్వహించి మొహరం వేడుకలను ముగిస్తారు

--------

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### కేకే మహేందర్ రెడ్డి



ముస్తాబాద్,జూన్21(విజన్ఆంధ్ర)
ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ గ్రామంలో ఇటీవల మంజూరైన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు శనివారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొని నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. చిన్నారులకు మెరుగైన విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు సర్పంచ్ మాదాస్ అనిల్ మాట్లాడుతూ, గ్రామానికి అంగన్‌వాడీ భవనం మంజూరు కావడం సంతోషకర విషయమని, నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెలముల రాంరెడ్డి, గ్రామ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు

## నిశ్చితార్థం లో పాల్గొని జంట ను ఆశీర్వదించిన ప్రముఖులు.



కమాన్ పూర్ జూన్ 21. (విజన్ ఆంధ్ర ).
సెంటినరీ కాలానికి చెందిన సాదినేని రాజు కూతురు
కమాన్ పూర్ ఎంపీడీవో సాదినేని ప్రియాంక నిశ్చితార్థం కమాన్ పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ కుమారుడు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ అరుణ్ కుమార్ తో జరిగింది. మంథనిలోనీ కళ్యాణమండపంలో జరగగా ఈ కార్యక్రమానికి పలువురు హాజరై కాబోయే దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్, కమాన్ పూర్ గ్రామ కార్యదర్శి తూడిచర్ల రాము, కాంగ్రెస్ నాయకుడు లల్లు, గ్రామపంచాయతీ సిబ్బంది మెడగొని శ్రీనివాస్ గౌడ్, సాగర్ల నరేష్, దుర్గం రాజు, మంగ సంతోష్, బుట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

------------

## గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలి



కమాన్ పూర్ జూన్ 21.(విజన్ ఆంధ్ర )
గ్రామీణ ప్రాంతాల్లోని బీద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఆదివారం కమాన్ పూర్ గ్రామపంచాయతీ వద్ద కరీంనగర్ కు చెందిన అఖిర ఆస్పత్రి వారు ఉచిత మెగావైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రి శిబిరాన్ని స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి, కోశాధికారి డాక్టర్ పి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పేద ప్రజలు ఉన్నారని వారికి గాను ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు. సుమారు 50వేల రూపాయలతో రోగులకు మందులను పంపిణీ చేయడం జరిగింది. తమకు పూర్తిగా సహాయ సహకారాలు అందించిన లైన్స్ క్లబ్ వారికి ఆసుపత్రి వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లయన్ ఇనగంటి భాస్కరరావు మచ్చ గిరి రాము ముకుంద రాజన్న సొప్పరి సంతోష్ కుమార్ జబ్బర్ ఖాన్ ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్ వార్డ్ సభ్యులు సందీప్ కుమార్ అకిరా హాస్పటల నిర్వాహకులు బద్దం దీపక్ రెడ్డి అంకం భరత్ తో పాటు డాక్టర్లు డాక్టర్ దుంపిడి రాజశేఖర్, డాక్టర్ స్వాతి, డాక్టర్ నవీన్ రెడ్డి,హాస్పటల్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## అల్లీపూర్ పద్మశాలి సేవా సంఘ ఆధ్వర్యంలో ఘనంగా లోకమాత పోచమ్మ తీర్థాలు

జగిత్యాల ఆర్ సి జూన్ 21 (విజన్ ఆంధ్ర )
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని మార్కండేయ పద్మశాలి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో లోకమాత శ్రీ పోచమ్మ తల్లి తీర్థాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి పూజలు నిర్వహించి ఒడి బియ్యం, బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల సతీష్, ప్రధాన కార్యదర్శి మోర శివకుమార్, ఉపాధ్యక్షులు అనుమల్ల మల్లేశం, సిరిపురం ఆనందం, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, ప్రచార కార్యదర్శి మిట్టపల్లి జగన్, మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి వెంకటేష్, భోగ నరసయ్య, నామని లక్ష్మీ నరసయ్య, శేఖర్, వంగరి మధు, నరేష్, బొమ్మ కంటి ధర్మపురి, ఉమేష్, అనుమల్ల సతీష్, మరియు సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు

------

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.. 40 మంది నేతలు, కార్యకర్తలకు కండువా కప్పిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



రాయికల్, జూన్ 21 (విజన్ ఆంధ్ర)
:పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు పడిగెల నరసింహ, బీజేపీ నాయకుడు కొత్తపల్లి అరవింద్‌తో పాటు వారి అనుచరులు సుమారు 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జగిత్యాల జిల్లా విద్య, వైద్య రంగాలకు కేంద్రంగా మారుతోందని, రూ. 235 కోట్లతో నూతన ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతోందని చెప్పారు. రాయికల్ పట్టణ, మండల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.

## అల్లీపూర్ గౌడ సంఘ అధ్యక్ష,ఉపాధ్యక్షులు గా లవన్, రాజ గోపాల్ నియామకం



జగిత్యాల ఆర్ సి జూన్ 21(విజన్ ఆంధ్ర )

అల్లీపూర్ గౌడ్ సంఘం ఆదివారం సంఘం కార్యాలయ అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడు: బర్ల లవన్ కుమార్ గౌడ్ ఉప అధ్యక్షుడు: గోడ్డండ్ల రాజ గోపాల్ గౌడ్ ప్రధాన కార్యదర్శి: బర్ల గంగాధర్కోశాధికారి: తిరుమల మనోజ్ కుమార్ గౌడ్ నియమిచ్చారు. అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని కొనియాడారు .

----

## శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి అద్దాల పంపిణీ

ముత్తారం,జూన్ 21(విజన్ ఆంధ్ర)



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ సర్గీయ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా గతంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నేత్ర చికిత్సలు కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు హాజరై లబ్ధిదారులకు కంటి అద్దాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.సమాజ సేవలో భాగంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ,ఏఎంసి డైరెక్టర్ బుచంరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్,మండల నాయకులు,వైద్య సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

----------

## దడ్యాపూర్ రైతులకు న్యాయం చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి

ముత్తారం,జూన్ 21(విజన్ ఆంధ్ర)



ముత్తారం మండలం దడ్యాపూర్ ఉమ్మడి గ్రామ రైతులు గత 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా స్వాధీనం చేసుకోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్రెడ్డి విమర్శించారు. దశాబ్దాలుగా రైతులు సాగు చేస్తున్న భూములకు గత ప్రభుత్వాల హయాంలోనే విద్యుత్ సౌకర్యాలు,బావుల మంజూరు జరిగాయని తెలిపారు.రత్నాపూర్లో భూములు సేకరించినప్పుడు రైతులకు నష్టపరిహారం చెల్లించిన ప్రభుత్వం,దడ్యాపూర్ రైతులకు ఎందుకు అన్యాయం చేస్తోందని ప్రశ్నించారు.రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి,అక్కడ ఏ నిర్మాణం చేపట్టనున్నారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంఆర్వో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

# యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి

### బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ




సిరిసిల్ల, జూన్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో):

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. "(ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగా)" అనే అంశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎస్. ఉపేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యోగా శిక్షకుడు శ్రీ అశోక్ కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం, శ్వాస వ్యాయామాలు, విశ్రాంతి ఆసనాలను అభ్యసింపజేశారు.ఈ సందర్భంగా డా. ఎస్. ఉపేందర్ మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు సమగ్ర ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థి కార్యకలాపాల ఇన్ఛార్జ్ అధికారి (రాxూూ), ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ అసోసియేట్ డీన్ డా. ఎస్. ఉపేందర్ కృతజ్ఞతలు తెలియజేశారు

---------

## చిగురుమామిడిలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



విజన్ ఆంధ్ర : చిగురుమామిడి

తెలంగాణ జాతిపిత, సిద్ధాంతకర్త మలిదశ ఉద్యమ నేత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 15వ వర్ధంతి ని చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు సంఘ నాయకులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్ మాట్లాడుతూ ఈనాడు మనం ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నాం అంటే అది ముమ్మాటికి జయశంకర్ సార్ ఆలోచన విధానాల వల్ల ఆయన చేసిన ప్రసంగాల వల్ల ఆయన రాసిన రచనల వల్ల అని చెప్పక తప్పదు అన్నారు ఉద్యమం నీరుగారి పోతున్న సమయాన ఏ రకంగా ముందుకు పోతే తెలంగాణ వస్తదని వ్యూహరచన చేసి తెలంగాణను సాధించుకున్నాం అంతటి మహనీయుడు దురదృష్టవశత్తు ప్రత్యేక రాష్ట్రం రాకముందే 21 జూన్ 2011 రోజున తుది శ్వాస విడిచారు అహర్నిశలు తెలంగాణ కొరకై పోరాడిన ఆయనను ఇప్పటివరకు ఏ ప్రభుత్వమైనా తెలంగాణకు జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ అని అధికారికంగా చెప్పకపోవడం చాలా బాధాకరమైన విషయం స్వరాష్ట్ర కోసం పోరాడిన జాబితాలో విశ్వకర్మలు ముందువరుసలో ఉన్నారు స్వరాష్ట్రం సాధించుకున్నాం అయినా విశ్వకర్మలకు ఇప్పటివరకు ఎలాంటి పథకాఏర్పాటు గాని కార్పొరేషన్ ఏర్పాటు గాని నిధుల విడుదల, పింఛన్లు గాని ఇవ్వడం లేదు దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని పనులు లేక అగమ్య గోచరంగా మారుతున్న విశ్వకర్మలను ఆదుకోవాలని చిగురుమామిడి మండల విశ్వబ్రాహ్మణ సంఘం తరపున కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ తో పాటు ఉపాధ్యక్షుడు అనువోజు బాలకృష్ణమాచారి సంఘ ముఖ్య నాయకులు పోలోజు సదాచారి, వడ్లూరి కుమారస్వామి,పోలోజు రమేష్,పోలోజు కుమారస్వామి, చొప్పదండి సూర్య ప్రకాష్, గొల్లపల్లి సద్గుణ చారి,అనువోజు వెంకటాద్రి,శ్రీరామోజు రాములు,రాజయ్య మైసయ్య,కిషన్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం : ఎస్ఐ జ్యోతి

ముస్తాబాద్,జూన్21(విజన్ఆంధ్ర)
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ ఎస్ఐ జ్యోతి, పోలీసు సిబ్బంది, యువత పాల్గొని వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ జ్యోతి మాట్లాడుతూ, యోగా మన భారతీయ సంస్కృతిలో భాగమని, శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అల వర్చుకోవచ్చని సూచించారు. నేటి జీవన



విధానంలో ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడంలో యోగా ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత యోగాపై ఆసక్తి పెంచుకుని ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యువకులు ఉత్సాహంగా పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు.యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అనంతరం యోగా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు

--------

?



## ఆదివారహ స్వామి ని దర్శించుకున్న ఎన్‌పిడిసిఎల్.ఏడిఈ.

కమాన్ పూర్ జూన్ 21. (విజన్ ఆంధ్ర )
కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివారహస్వామిని మంథని డివిజన్ ఎన్పీడీసీఎల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వంగల వెంకట్ నారాయణ ఆదివారం దర్శించుకున్నారు. ఆయన స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం చేయించారు. అనంతరం ఆయనకు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి శాలువతో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సత్కరించారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చాట్ల రాయమలు, కొంతం శ్రీనివాస్, విద్యుత్ కాంట్రాక్టర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

---------

## అవోపా ప్రతిభ పురస్కార్‌తో నాగచైతన్యకు ఘన సత్కారం



ముస్తాబాద్,జూన్21(విజన్ఆంధ్ర)
పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కాసనగొట్టు నాగచైతన్యకు రాజన్న సిరిసిల్ల జిల్లా అవోపా (ఇుఖాఇా) ఆధ్వర్యంలో 'ప్రతిభ పురస్కార్' అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. నాగచైతన్య 600 మార్కులకు గాను 556 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచాడు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. నాగచైతన్య సాధించిన ప్రతిభ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. విద్యా రంగంలో రాణించే విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అవోపా సంస్థ లక్ష్యమని తెలిపారు.భవిష్యత్తులో నాగచైతన్య మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇలాంటి పురస్కారాలు మరింత ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు సంతోష్, అవోపా సంఘ సభ్యులు, ప్రముఖులు పాల్గొని నాగచైతన్యకు ప్రతిభ పురస్కార్ అవార్డును అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థి సాధించిన విజయాన్ని కొనియాడుతూ అతని ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు

# అంబరాన్ని అంటిన సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ జన్మదిన వేడుకలు.




కమాన్ పూర్ జూన్ 21.(విజన్ ఆంధ్ర )
కమాన్ పూర్ మండల సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద మథిన్ ఖాన్, ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముకుంద ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను నిర్వహించడం జరిగింది. ముందుగా జబ్బార్ ఖాన్ చే కేక్ కట్ చేసి కేక్ తినిపించారు. గుండారం మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, గుండారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిడుగు శంకర్, ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ గోపాల భూమయ్య, కమాన్ పూర్ ఉప సర్పంచ్ లు రఫిక్ సోహెల్, సిద్ధి పల్లె ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్, తోపాటు కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్, గుండారం మాజీ సర్పంచ్ అడువాల చంద్రయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గాది సదయ్య, వార్డు సభ్యులు దామెర దేవయ్య బొడ్డు రవి, మరియు మెహరాజ్ ఖాన్, అరిసె కృష్ణ,ముధం కొమురయ్య, మల్యాల మహేష్, మల్యాల శేఖర్, వడ్లకొండ శంకర్, లల్లు, వి ఎస్ ఎస్ రాజేష్, ఆకుల రాజయ్య, తదితరులు శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు

## జగిత్యాల స్పెషల్ సబ్ జైలు లో యోగ దినోత్సవం



జగిత్యాల ఆర్ సి జూన్ 21 విజన్ ఆంధ్ర
అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల స్పెషల్ సబ్ జైలు లో యోగ దినోత్సవాన్ని జైలు అధికారులు ఖైదీల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గత 12 రోజులు గా యోగ మాస్టర్ రమేష్ ఖైదిలకు యోగ ఆసనాలు నేర్పించి చేయించడం జరిగింది.యోగా ప్రాముఖ్యత గురించి ఖైదీలకు వివరించి వారితో యోగాసనాలు చేయించారు. స్పెషల్ సబ్ జైలు పర్యవేక్షణాదికారి మొగిలేష్ మాట్లాడుతూ యోగ ను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. నిత్యం యోగ చేయడంతో మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతామన్నారు. ఖైదిలు అందరూ తప్పని సరిగా ప్రతి రోజు యోగ ఆచారి ఆచరిస్తూ ఒత్తిడిని తప్పించుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ దీప్యూటీ జైలర్ ఫయాజ్, సిబ్బంది మరియు ఖైదిలు పాల్గొన్నారు



## దీక్ష మాంటి సోరి స్కూల్ లో యోగా దినోత్సవ వేడుకలు

### --అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా వేడుకలు

జగిత్యాల, ఆర్ సి జూన్ 21, విజన్ ఆంధ్ర

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగాజగిత్యాల పట్టణం లోని హోసింగ్ బోర్డ్ కాలనీలో గల దీక్ష మాంటి సోరి స్కూల్ లో పాఠశాల యజమాన్యం విద్యార్థులు మరియు పోషకుల చేత యోగా చేసారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పునుగోటి వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయటం ద్వారా శారీరక, ఆరోగ్య ,జ్ఞాపక శక్తి పెరుగుతుందని యోగా చేయటం ద్వారా మానసిక స్థితి మెరుగుపడి కండరాలు దృడపడటం మనిషి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండటమే కాకుండా ఇలాంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆరోగ్యంగా ఉంటారని ప్రతిరోజు యోగా చేయడం వలన ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం ఉండదు అంతేకాకుండా ఆయువు ప్రమాణాలను పెంచుకోవచ్చు అని విద్యార్థుల కు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పునుగోటి వెంకట రమణ,కాల్వ సుదర్శన్ రెడ్డి ,గంధ్ర శ్రీకాంత్, తల్లిదండ్రులు పాఠశాల ఉపద్యాయుని ఉపాధ్యాలు తదితరులు పాల్గొన్నారు

---------



# యోగతో ఆరోగ్యవంతమైన జీవన విధానం సాధ్యం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ

రాజన్న సిరిసిల్ల, జూన్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో): భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వారసత్వాల్లో యోగా ఒకటని, నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి. నీరజ అన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరగడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.యోగా శిక్షకుడు ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పలు యోగాసనాలు, ప్రాణాయామం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి బి. పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి పి. లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జి కుమారి మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవునూరి రమాకాంతరావు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--------

## ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో

# భక్తుల కిటకిట

### శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి




ఓదెల జూన్ 21,(విజన్ ఆంధ్ర)

పెద్దపల్లి జిల్లాలోనే అతి పెద్ద శైవ క్షేత్రమయిన శ్రీ ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దితో ఆలయం కిటకిట లాడింది. వివిధ గ్రామాల,జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పట్నాలు, బోనాలు సమర్పించుకొని స్వామి వారికి తలవెంట్రుకలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని సౌకర్యాలు కల్పించారు.

## యోగతో ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

రాజన్న సిరిసిల్ల, జూన్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో):



అంతర్గత శక్తిని మేల్కొల్పి మానవ చైతన్యాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే అమూల్య సాధనం యోగ అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన యోగ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో యోగకు విశిష్ట స్థానం ఉందని, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు యోగ ప్రాముఖ్యతను గుర్తించి తమ దైనందిన జీవితంలో భాగం చేసుకున్నాయని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. రోజూ కొంత సమయం యోగాభ్యాసానికి కేటాయిస్తే ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చని అన్నారు. ఆరోగ్యవంతమైన పోలీసు వ్యవస్థ ద్వారానే ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలమని ఆయన పేర్కొన్నారు.అనంతరం యోగ గురువు మరియు వారి శిష్యులను జిల్లా ఎస్పీ అభినందించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, మొగిలి, నటేష్, మధుకర్, ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్, ఎస్ఐలు కిరణ్ కుమార్, ఉపేందర్ చారి, రంజిత్, ఆర్ఎస్ఐలు రాజు, శ్రావణ్ యాదవ్, శ్రీనివాస్, సాయి కిరణ్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓడేడు ప్రగతి విద్యాలయంలో ఘనంగా యోగా దినోత్సవం



ముత్తారం,జూన్ 21(విజన్ ఆంధ్ర)

మండలంలోని ఓడేడు ప్రగతి విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి హరీష్ రావు పాల్గొని మాట్లాడుతూ యోగా సాధన ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.విద్యార్థులు, యువత వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.యోగా ద్వారా ఏకాగ్రత,క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,యోగ అధ్యాపకులు గాండ్ల మల్లయ్య,గుజ్జుల రాకేష్,అధ్యాపకులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

విజన్ ఆంధ్ర
VISION ANDHRA TELUGU DAILY
సోమవారం 22 జూన్ 2026



## ఎస్సై జ్యోతి ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్‌తో షాపుల తనిఖీలు

### మాదకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా

ముస్తాబాద్,జూన్21(విజన్ఆంధ్ర)

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఎస్సై జ్యోతి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ డాగ్ సహాయంతో కిరాణా షాపులు, పాన్ షాపులు, బస్టాండ్ పరిసరాలు, హాస్టళ్లు మరియు ఇతర ప్రజా ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.తనిఖీల సందర్భంగా మాదకద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద వస్తువులు, నిషేధిత పదార్థాల నిల్వలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. షాపుల యజమానులు, వ్యాపారులు మరియు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఎస్సై జ్యోతి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు.ఎవరైనా మాదకద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఎస్సై జ్యోతి సూచించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

----------

## రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండించిన బీఆర్ఎస్ నాయకులు



ముస్తాబాద్,జూన్21(విజన్ఆంధ్ర)

రైతుల పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రెస్‌మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం వాటి పరిష్కారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్‌రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సర్వర్ పాషా, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు ఏద్దండి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్‌రావు, పార్టీ నాయకులు చెవులు మల్లేశం యాదవ్, శీలం స్వామి, చంద్రారెడ్డి, తాళ్ల రాజు, శీలం వెంకటేష్, గూడూరి భరత్, రేపాక బాల్‌నర్సు, పరిదిపేట వెంకటేష్, వంగూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## పొట్యాల గ్రామ ఆటో అడ్డా డ్రైవర్‌కు హరీష్ రెడ్డి ఆర్థిక సహాయం



పెద్దపెల్లి జిల్లా, అంతర్గాం, జూన్, 21.

రామగుండం ప్రాంతంలోని పొట్యాల గ్రామ ఆటో అడ్డాకు చెందిన ఆటో డ్రైవర్ జీడికంటి చిరంజీవి ఇటీవల జరిగిన ఘోర ఆటో ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదం కారణంగా జీవనోపాధిని కోల్పోయిన ఆయన వైద్య చికిత్స కోసం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డిని సంప్రదించారు.చిరంజీవి పరిస్థితిని తెలుసుకున్న వ్యాల్ల హరీష్ రెడ్డి వెంటనే స్పందించి, వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.హరీష్ రెడ్డి చూపిన మానవతా దృక్పథానికి స్థానిక ప్రజలు, ఆటో కార్మికులు మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఆదుకోవడం ద్వారా ఆయన మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారని వారు తెలియజేశారు

------------

## యోగా దినోత్సవాన్ని నిర్వహించిన ఆర్ఎస్ఎస్ రాయికల్ నగరశాఖ



రాయికల్, జూన్ 21 (విజన్ ఆంధ్ర):

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) రాయికల్ నగరశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం శాఖ ప్రాంగణంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంసేవకులు వివిధ రకాల యోగాసనాలు చేసి యోగా ప్రాముఖ్యతను వివరించారు.వక్తలు మాట్లాడుతూ యోగాను ప్రతిరోజూ ఆచరించడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన సంపద యోగా అని, ప్రతి వ్యక్తి తన దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. క్రమపద్ధతిలో యోగా సాధన చేయడం ద్వారా ఒత్తిడిని జయించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు పాల్గొన్నారు.

-------------



## మిత్రుడి కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం

రాయికల్, జూన్ 21 (విజన్ ఆంధ్ర):

మండలం లోని కట్కాపూర్ గ్రామానికి చెందిన పిట్టల చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో అదే పాఠశాలలో చదువుకున్న మిత్రులు కలిసి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మిత్రుల సహకారంతో సమీకరించిన ఈ మొత్తాన్ని చంద్రశేఖర్ భార్యకు అందజేసి తమ సంఘీభావాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మదం మల్లేష్, కుర్ర సుధాకర్, అన్వేష్, ఉప సర్పంచ్ కుర్ర గణేష్, కుర్ర మల్లేశం, అంజి, రాజు తదితరులు పాల్గొన్నారు.

----------

## కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమాగం:

### మేడిపల్లి వివేక్ రెడ్డి



వేములవాడ ఆర్సి జూన్ 21 (విజన్ ఆంధ్ర):

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు మేడిపల్లి వివేక్ రెడ్డి ఆరోపించారు. పంటలకు సరైన ధర లేకపోవడం, రైతుబంధు అమలులో లోపాలు, రైతు రుణమాఫీ అసంపూర్తిగా ఉండటం వంటి కారణాలతో రైతాంగం ఆందోళన చెందుతోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వరంగల్‌లో నిర్వహించిన సభలో రైతు డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రైతుబంధు కింద ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.12 వేలకే పరిమితం చేశారని విమర్శించారు. రైతుభరోసా నిధులను పూర్తిస్థాయిలో అందించలేదని, రైతు రుణమాఫీ కూడా అసంపూర్తిగా కొనసాగుతోందని పేర్కొన్నారు. అలాగే కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం హామీని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు కావడం లేదని అన్నారు. పదేళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి చెందిన తెలంగాణను ప్రస్తుత ప్రభుత్వం వెనక్కి తీసుకెళ్తోందని విమర్శించారు. ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో, ముఖ్యంగా రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు భావిస్తున్నారని, అప్పటి వరకు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మేడిపల్లి వివేక్ రెడ్డి పిలుపునిచ్చారు.

----------

## నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలలో ఒక సంవత్సరం పూర్తి ఉచిత విద్య

### జవహర్ నెహ్రూ విద్యాసంస్థల చైర్మన్ ఈశ్వరగారి నరహరి శర్మ



వేములవాడ ఆర్ సి జూన్ 21 (విజన్ ఆంధ్ర)

ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, ఉన్నతాధికారులను తీర్చిదిద్దిన జవహర్ నెహ్రూ విద్యాసంస్థలు 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించాయి. జూన్ 30వ తేదీలోగా అడ్మిషన్ పొందే చిన్నారులకు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో ఒక సంవత్సరం పాటు పూర్తి ఉచిత విద్యను అందించనున్నట్లు జవహర్ నెహ్రూ విద్యాసంస్థల చైర్మన్ ఈశ్వరగారి నరహరి శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడం జవహర్ నెహ్రూ విద్యాసంస్థల లక్ష్యమని తెలిపారు.

------------

## పల్లె దవాఖానా తో ప్రజలకు మెరుగైన వైద్యం

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



సారంగాపూర్, జూన్ 21 (విజన్ ఆంధ్ర)

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.అనంతరం గ్రామంలో 10 లక్షల తో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను ప్రారంభించడానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలపాక రాధరాజు, సింగల్ విండో చేర్మెన్ గురునాథం మల్లారెడ్డి, ఎవ్త్రశీ సుజాత,ఎంపిడిఓ నీరజ, ఉపసర్పంచ్ ప్రభాకర్ , వార్డ్ సభ్యులు,సర్పంచ్ లు ఆకుల రమేష్,ఎదులా శేఖర్,బాస మహేష్, అశ్విని రమేష్,సొల్లు సురేందర్,మ్యాకల శేఖర్,మాధవిబాపిరాజు, రూసేంద్ర శంకర్ రెడ్డి,గంగారాం తాజా మాజీ ప్రజాప్రతినిధులు,మండల ,గ్రామ నాయకులు కోల శ్రీనివాస్,శేఖర్ గౌడ్,రాజన్న ,లక్ష్మీరాజం, లక్ష్మణ్,మల్లేష్,,వైద్య సిబ్బంది ,రెవెన్యూ అధికారులు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



కరీంనగర్, జూన్ 21:

ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప కానుక 'యోగ' అని, నిత్యం యోగా సాధన చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని మాధవ సేవా సమితి అధ్యక్షులు దుర్శెట్టి నిరంజనాచారి, ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కరీంనగర్, కోతి రాంపూర్ లోని గిద్దెపెరుమాండ్ల దేవాలయ మైదానంలో మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక యోగా శిబిరాన్ని అత్యంత ఉత్సాహంగా , ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాధవ సేవా సమితి అధ్యక్షులు దుర్శెట్టి నిరంజనాచారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎయిర్‌ఫోర్స్ అధికారి శ్రీనివాస్ పాల్గొనగా, ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ ప్రధాన వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, "యోగా అనేది కేవలం ఆసనాలకే పరిమితం కాదు, ఇది ఒక సంపూర్ణ జీవన విధానం. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడిని జయించడానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా ఏకైక మార్గం" అని స్పష్టం చేశారు. క్రమం తప్పకుండా యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేసుకోవచ్చని సూచించారు. యువతకు పిలుపు ప్రధాన వక్త సామల కిరణ్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, "భారతదేశ జనాభాలో సుమారు 40 శాతం మంది యువత ఉన్నారు. ఈ యువశక్తే దేశ భవిష్యత్తుకు వెన్నెముక. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, యోగా ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి. దేశాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించి, సమాజ హితానికి పాటుపడాలి" అని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు, యోగా ఆసక్తిపరులు, మాధవ సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, వివిధ ఆసనాలను నిపుణుల పర్యవేక్షణలో అభ్యాసం చేశారు. ఉత్సాహపూరిత వాతావరణం ఉదయం వేళ మైదానమంతా యోగా సాధనతో ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది. స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి, యోగా ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాధవ సేవా సమితి ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## దర్మపురి కోర్ట్ లో అంతర్జాతీయ యోగ కార్యక్రమం

### పాల్గొన్న న్యాయమూర్తి వై . జానకి



ధర్మపురి, జూన్ 21: (విజన్ ఆంధ్ర )

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మపురి కోర్టు ఆవరణలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ న్యాయమూర్తి్. జానకి గారు మాట్లాడుతూ, యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగాభ్యాసం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. అనంతరం న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో కలిసి యోగా చేసినారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బందేల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మామిడాల శ్రీకాంత్ కుమార్ , ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్,సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణరెడ్డి, రౌతు రాజేష్, జాజాల రమేష్, కస్తూరి శరత్ న్యాయవాది కలమడుగు హరిప్రసాద్, ఇతర న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) జూన్ 21.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రిలో ఆదివారం యోగా డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రత్యేకతను వివరిస్తూ, ప్రస్తుత కాలంలో ఒత్తిడి, అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. యోగా ద్వారా మనసుకు ప్రశాంతత, శరీరానికి దృఢత్వం లభిస్తాయని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అందరూ క్రమం తప్పకుండా యోగా చేయాలని, ప్రజల్లో కూడా ఆరోగ్యంపై అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు.డాక్టర్ రవి కుమార్ (జుఖా), డాక్టర్ లోకేష్ (ఫిజీషియన్), ఆచార్య బి. రామకృష్ణ గౌడ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హెచ్ఆర్ ఈశ్వర్ ,దాసరి చంద్రశేఖర్ ,నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు

------